క్లుప్తంగా

కుట్టుమిషన్ పంపిణీ



ఊట్కూరు: మండలంలోని సర్దార్‌నగర్ వీధికి చెందిన మానస అనే నిరుపేద యువతికి బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎల్కోటి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో విద్యా, వైద్యం తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హన్మంతు, సింగిల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జయప్రకాశ్, శంకర్, రమేష్‌బాబు, వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నారాయణపేట రూరల్: ఇటీవల సింగారం క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి యువత అండగా నిలబడ్డారు. మండలంలోని శేర్నపల్లి గ్రామానికి చెందిన కట్టమీది శివ గతనెల 15న నారాయణపేట నుంచి మక్తల్‌కు విద్యుత్‌స్తంభాలను తీసుకుని వెళ్తు వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా శివ గాయాలతో మంచం పట్టారు. దీంతో గ్రామ యువకులు వారికి అండగా నిలవాలని భావించి ఆరోగ్యఖర్చుల నిమిత్తం రూ.లక్షను పోగుచేసి గురువారం అందజేశారు.

హనుమాన్ ఆలయంలో అన్నదానం



నారాయణపేట: జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ హనుమాన్ దేవాయలంలో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని యువజన సంఘం ఆధ్వర్యంలో కొనంగేరి నర్సింగమ్మ, సుదర్శన్ దంపతులు భక్తులకు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. అంతకుముందు భజన హనుమాన్ మూలవిరాట్ విగ్రహానికి పంచామృతాభిషేకం, సింధూర లేపనం, పుష్పాలంకరణ, నైవేద్యం, మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ముందుకు సాగని నిర్మాణ పనులు



మాగనూర్: ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తామంటున్నా పాలకుల మాటలు నీటిమూటలే అవుతున్నాయి. మండలంలో పలు పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించతలపెట్టిన అదనపుగదుల నిర్మాణం ముందుకు సాగడం లేదు. మండల పరిధిలోని మందిపల్లి ప్రాథమిక పాఠశాలలో అదనపు గదులు నిర్మాణం పిల్లర్లస్థాయిలోనే వదిలేయడంతో విద్యార్థుల పాలిట శాపంగా మారుతుంది. పిల్లలర్ల నిర్మాణం కోసం ఉంచిన ఇనుపరాడ్లు ప్రస్తుతం పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అదనపు గదుల నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



అమరచింత: రాఖీ పౌర్ణమి సందర్భంగా దేశంలోని మహిళామణులకు కానుకగా వంటగ్యాస్‌పై రూ.200 కేంద్ర ప్రభుత్వం తగ్గించడం సంతోషకరమంటూ ప్రధాని మోదీ చిత్రపటానికి గురువారం బీజేపీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ రేటు పెంచినప్పుడు గోల చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు ఏకంగా రూ.200 తగ్గిస్తే మాట్లాడట్లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు, పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్, ఎస్.వెంకటేశ్వర్లు, నరాల సిద్దిరాములు, రామలింగం, మాల విష్ణు, టైలర్ నరసింహులు, కృష్ణమూర్తి, రాకేష్ శెట్టి పాల్గొన్నారు.

కేసు నమోదు

ఆత్మకూర్: విద్యుదాఘాతంతో మృతిచెందిన కార్మికుడు బాలకృష్ణ (22) కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్ఐ బీచుపల్లి తెలిపారు. బుధవారం సాయంత్రం భవన నిర్మాణ పనుల్లో విద్యుదాఘాతానికి గురై మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలకృష్ణ మృతి చెందాడు. గురువారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.



మద్దూరులో..



కోస్గిలో అన్నయ్యలకు రాఖీ కడుతున్న చిన్నారులు



మరికల్‌లో ..

వైభవంగా రక్షాబంధన్ వేడుకలు



మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాఖీలు కడుతున్న విద్యార్థులు



నారాయణపేటలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో సామూహిక రక్షాబంధన్..

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన రాఖీపౌర్ణమిని గురువారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచే రాఖీపౌర్ణమి పండగ వాతావరణం నెలకొంది. రాఖీపౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంటా సోదరీమణులు తమ సోదరులకు నుదుట కుంకుమపెట్టి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. దూరప్రాంతాల నుంచి సైతం వచ్చి మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టారు. కొందరు మహిళలు కొరియర్, పోస్టల్ ద్వారా తమ సోదరులకు రాఖీలు పంపారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. –సాక్షి నెట్‌వర్క్



మగనూర్ నేరడగంలో..



నారాయణపేటలో..



మరికల్‌లో..



పేటలో రాఖీ ఆకారంలో చిన్నారులు..



దామరగిద్దలో..



పేట సింగారంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో..



నారాయణపేటలో..



మక్తల్‌లో..



కృష్ణాలో గుడెబల్లూర్‌లో..



పేదలను ఆదుకోవడమే లక్ష్యం

మక్తల్: పేదప్రజలను ఆదుకోవడమే తన లక్ష్యమని వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మంతన్‌గోడ్‌లో వీధిలో పర్యటించి రోడ్లు, డ్రైయినేజీలను పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన మణెమ్మ ఇల్లు పడిపోవడంతో ఆమెకు ఆర్థిక సాయంగా రూ. 75 వేలతో ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో ఆఖండ జ్యోతుల ఊరేగింపు



పేటలో ఆఖండ జ్యోతుల ఊరేగింపు

నారాయణపేట: బ్రహ్మణ్ వాడి తొగటవీర క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో అఖిలాండకోటి పరాశక్తి ఆదిశక్తి చౌడేశ్వరిమాతా ఆఖండ జ్యోతుల ఊరేగింపు పురవీధుల మీదుగా గురువారం మేళాతాళాలతో భజన సంకీర్తనలతో ఖడ్గ విన్యాసాలతో కనుల పండువగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి మూల విరాట్ విగ్రహానికి పసుపు, కుంకుమ మహా పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలతోపాటు మంగళహారతి తీర్థప్రసాదావితరణ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



ధన్వాడ ఆలయంలో హోమం జరిపిస్తున్న భక్తులు

ఊట్కూర్: మండలంలోని పులిమామిడిలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం మార్కండేయ స్వామి ఆలయంలో తదితర పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకం, అలంకరణ, హోమం, పల్లకీసేవా తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భీంరాజ్, నాయకులు రాజరమేష్, శోభన్‌బాబు, నర్సింహ, రఘు, వాసు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని స్థానిక భక్తమార్కండేయ స్వామి ఆలయంలో గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకం, అలంకరణ, హోమం, పల్లకీసేవా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బాల్‌రాజు, యువజన సంఘం అధ్యక్షుడు వీరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఉదయభాను, బాలప్ప, నారాయణ, శ్రీనివాస్, సురేందర్, వెంకటేష్, కృష్ణయ్య, శివాజీ, రాము, ఓంభగవత్ తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

సమస్యలు పరిష్కరించాలి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న పద్మశాలీలు

ధన్వాడ: పద్మశాలీల సమస్యలు పరిష్కరించాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి కెంచె ఉదయభాను డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మర్కండేయస్వామి ఆలయంలో చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న బీసీబంధులో కూడా పద్మశాలీ కులస్తులని బీసీబంధులో చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రతి పద్మశాలీ కులస్తులు పాల్గొని శంఖారావం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బాల్‌రాజు, యువజన సంఘం అధ్యక్షుడు వీరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు ఉదయభాను, బాలప్ప, నారాయణ, శ్రీనివాస్, సురేందర్, వెంకటేష్, కృష్ణయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో భక్త మార్కండేయ పల్లకీసేవ



మరికల్: మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా భక్త మార్కండేయ పల్లకీసేవా కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి భజనలతో పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం పద్మశాలీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోరంట్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కుమరస్వామి, కో–శాధికారిగా శ్రీకాంత్, సహాయకార్యదర్శిగా బాల్‌రాజ్, సలహాదారులుగా పదిమందిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, నరేష్, సదన్‌రావు, రాజు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: రైతు సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో పీఏసీఎస్ కార్యాలయం వద్ద నూతనంగా రూ. 87 లక్షలతో సింగిల్ విండో కార్యాలయ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి పెద్దపీటవేశారని తెలిపారు. రుద్రసముద్రం వద్ద రైతుల కోసం గోదాంలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులదగ్గర దాన్యం కొనుగోలుచేసి నిల్వ ఉంచేందుకు ఈ గోదాంలు ఉపయోగపడుతాయని తెలిపారు. మక్తల్ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. అదేవిధంగా పట్టణంలో గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనార్టీలకు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్షసాయం చెక్కులను 48మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వనజ, బ్యాంక్ జనరల్ మేనేజర్ ప్రదీప్ కుమార్, మాగనూర్ పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ నిజాంపాష, డైరెక్టర్లు నవీద్ పాష, ఘనపురం వెంకటప్ప, ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి, లింగప్ప, లక్ష్మీ, భాస్కర్‌రెడ్డి, నర్సింహులు, రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ దత్తు, విజయ్, ఎంపీపీలు వనజ, లక్ష్మీ, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, శంశోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట వేశారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మైనార్టీలకు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్షసాయం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందన్నారు. మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, విండో వైస్‌చైర్మన్ లక్ష్మన్న, రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ మండ్ల చిన్నయ్య, నాయకులు దండు అయ్యప్ప, డా.శంకర్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి పథకం పేదలకు వరం

కోస్గి: పేదింట్లో ఆడపిల్ల పెళ్లిభారం కాకుడదనే లక్ష్యంతో దేశంలో ఎక్కడలేనివిధంగా కేసీఆర్ అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీపథకం పేదలకు వరంలాంటిదని మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, ఎంపీపీ మదుకర్‌రావు అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదలకు ఏ మాత్రం ఇబ్బందులు రాకూడదని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సాయిలు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీటీసీ పోషప్ప, మున్సిపల్ కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీను, ఆర్ఐ సుభాష్‌రెడ్డి, నాయకులు మ్యాకల రాజేష్‌తోపాటు ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీచేస్తున్న చైర్‌పర్సన్, ఎంపీపీ

ప్రజల హక్కులపై అవగాహన

మాగనూర్: మండల పరిధిలోని గురువలింగంపల్లి గ్రామ ప్రధాన కూడలిలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా గురువారం సివిల్‌రైటర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామాల్లో ప్రజలకు, యువకులకు హక్కులపై అవగాహన కల్పించారు. సమాజంలో ఏలాంటి మూఢనమ్మకాలు లేకుండా కుల, మత, వర్గభేదాలు లేకుండా అందరూ సమానమేమని ప్రభుత్వ ఆస్తులందరికీ సమానంగా వర్తిస్తాయని వాటిని సద్వినియోగంచేసుకోవాలన్నారు. ప్రజల హక్కుల గురించి ఎలాంటి సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని చట్ట ప్రకారం పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ శ్రీశైలం, ఏఎస్ఐలు మన్నన్, కానిస్టేబుల్ మహేష్, రేఖశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

అవెన్యూ ప్లాంటేషన్‌కు ప్రాధాన్యమివ్వాలి



మొక్కలు నాటుతున్న పంచాయతీకార్యదర్శులు

మాగనూర్: అవెన్యూ ప్లాంటేషన్‌కు ప్రాధాన్యతనిచ్చి రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలని ఎంపీడీఓ శశికళ అన్నారు. గురువారం పంచాయతీ ఆధ్వర్యంలో అన్నిగ్రామాల రహదారులతోపాటు ఎన్‌హెచ్–167కు ఇరువైపులా మొక్కలు నాటారు. మండలంలోని ఆయాశాఖల అధికారులు గ్రామాల వారీగా ప్రణాళిక రూపొందించుకొని పనులు చేపట్టాలని సూచించారు. ఆమె మాట్లాడుతూ.. రహదారుల వెంట ఎక్కడ ఖాళీస్థలం లేకుండా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అనంతరం పలు సూచనలు, సలహాలు చేశారు. అదేవిధంగా హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు మేసిన మేకల యాజమానులకు రూ. 3వేలు జరిమానా విధించామని వారు ఇట్టి డబ్బును చెల్లించి మేకలను విడిపించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ సత్యప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

కృష్ణా: మండలంలోని ఖాన్‌దొడ్డిలో గ్రామస్తులు గురువారం నూతనంగా శివాలయంతోపాటూ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నూకలి తిప్పయ్య మాట్లాడుతూ.. గ్రామంలో చాలా రోజులుగా ఆలయనిర్మాణం చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు శ్రీనివాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన అల్లీపూర్ గ్రామస్తులు

మద్దూరు: ప్రభుత్వం చేపట్టుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కొత్తపల్లి మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన వివిధపార్టీల కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో చేరారు. బీఆర్ఎస్ కండువా కప్పుకున్న వారిలో తిమ్మారెడ్డి, కమ్మరి రాములు, అల్లీ రామప్ప, హరిజన్ మహేష్, నాగరాజుతోపాటు మరో 16మంది పార్టీలో చేరారు. పార్టీలో చేరినా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, పార్టీ పటిష్టతకు కృషిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభ ఏర్పాటుకు హాజరైన నాయకులు

కృష్ణా: మండలంలోని మురహార్‌దొడ్డిలో గురువారం నూతనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. స్థానికంగా లక్ష్మీతాత ఆలయం ఎదుట ధ్వజస్తంభాన్ని ఏర్పాటుచేయడంతోపాటూ గ్రామంలో బొడ్రాయి, నవగ్రహాల ఏర్పాటును నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు కొండయ్య, జలంధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి తనయుడు సిద్దార్థరెడ్డితోపాటూ చుట్టుపక్కల గ్రామాల నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.